జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## మహబూబ్‌నగర్
నాగర్ కర్నూల్, వనపర్తి
జోగులాంబ గద్వాల
నారాయణపేట
శనివారం, డిసెంబర్ 6, 2025 పేజీలు: 8







## ధాన్యం కొనుగోళ్లలో రైతులు ఇబ్బంది పడకుండా చూడాలి



2 లో

## గ్రామ పంచాయతీ ఎన్నికలకు

# ఏర్పాట్లు పూర్తి

**-తుది జాబితాలు, గుర్తుల కేటాయింపు, పోస్టల్ బ్యాలెట్ సదుపాయాలపై కీలక ఆదేశాలు**

**- పోలింగ్‌కి కౌంట్‌డౌన్ ప్రారంభం, అధికారులపై కలెక్టర్ దృష్టి**

**మహబూబ్ నగర్ డిసెంబర్ 05 (ప్రజాజ్యోతి బ్యూరో)**

గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రక్రియలో భాగంగా అభ్యర్థుల ఉపసంహరణ అనంతరం తుది పోటీదారుల జాబితా (ఫారమ్%-%9) సిద్ధం చేయడం, అలాగే ఎన్నికల గుర్తుల కేటాయింపు విషయంలో పూర్తి అప్రమత్తత పాటించాలని ఎంపీడీవోలు మరియు స్టేజ్%-%1 రిటర్నింగ్ అధికారులకు కలెక్టర్ ఆదేశించారు.వెబెక్స్ ద్వారా నిర్వహించిన సమీక్ష సమావేశంలో మొదటి, రెండవ దశ ఎన్నికల మండలాల ఎంపీడీవోలు, ఎంపీఓలు మరియు స్టేజ్%-%1 రిటర్నింగ్ అధికారులతో కలెక్టర్ మాట్లాడారు. అభ్యర్థుల పేర్లలో అక్షరక్రమాన్ని ఆధారంగా తీసుకుని గుర్తులను కేటాయించాలని, ఏవైనా లోపాలు గమనించిన వెంటనే సరిచేయాలని

-మిగతా 4లో..




## భద్రత ఏర్పాట్లను పటిష్టం చేయాలి

**-చెక్ పోస్టులవద్ద అప్రమత్తంగా ఉండాలి**
**-మద్యం,డబ్బు రవాణా పై అప్రమత్తంగా ఉండాలి**
**-ప్రతి వాహనాన్ని తనఖీ చేసి వదలాలి**
**-జిల్లా ఎస్పీ సంగ్రామ్ సింగ్**

నాగర్ కర్నూల్ : డిసెంబర్ 05ప్రజా జ్యోతి

గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో పోలీస్ అధికారులు చెక్ పోస్టులవద్ద భద్రతా ఏర్పాట్లను పటిష్టం చేయాలని జిల్లా ఎస్పీ సంగ్రామ్ సింగ్‌పోలీస్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.శుక్రవారం బిజినపల్లి మండల పరిధిలోనిమంగనూరులో ఏర్పాటు చేసిన చెక్ పోస్టునుతనఖీ చేశారు.ఈ సందర్భంగా ఎస్పీ వాహనాలతనిఖీలకు సంబంధించిన రిజిస్టర్‌లను పరిశీలించిఅక్రమ డబ్బు,మద్యం రవాణాపై అధికారులుఅప్రమత్తంగా ఉండాలని,ప్రతి వాహనాన్ని,ప్రతివ్యక్తిని పూర్తిగా తనిఖీ చేసి వదిలాలని అన్నారు.అనుమానాస్పద వ్యక్తులపై,వాహనాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని,ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా ఏ వస్తువుల రవాణా జరగకుండా కట్టుదిట్టంగా తనిఖీలు కొనసాగించాలని ఆదేశించారు.



## గద్వాల జోన్ డీఐజీని మర్యాదపూర్వకంగా కలిసిన ఎస్పీ సంగ్రామ్ సింగ్




**మహబూబ్‌నగర్ కాంగ్రెస్‌లో నూతన ఉత్సాహంతో పార్టీ బలోపేతానికి**

# అందరం కలిసికట్టుగా పని చేద్దాం

## డిసిసి అధ్యక్షుడు అంగంపల్లి సంజీవ్ ముదిరాజ్ పిలుపు

**మహబూబ్ నగర్ డిసెంబర్ 05 ( ప్రజా జ్యోతి బ్యూరో)**

మహబూబ్‌నగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ నూతన అధ్యక్షుడిగా అంగంపల్లి సంజీవ్ ముదిరాజ్ పదవీ స్వీకారం శుక్రవారం పెద్ద ఎత్తున నిర్వహించబడింది. ఈ సందర్భంగా జిల్లా మొత్తం నుంచి నాయకులు, కార్యకర్తలు భారీగా తరలి వచ్చి తమ మద్దతును ప్రకటించారు. పట్టణంలో నిర్వహించిన భారీ ర్యాలీ అనంతరం డిసిసి

-మిగతా 4లో..



# గ్రామ పంచాయతీ ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి

ఆమె స్పష్టం చేశారు.అదేవిధంగా బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పేపర్లు మరియు ఇతర పోలింగ్ సామగ్రిని ముందస్తుగా సిద్ధం చేయాల్సిందిగా సూచించారు. డిసెంబర్ 8న పీవోలు, ఓపీవోల కోసం రిఫ్రెషర్ శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. తొలి దశ పోలింగ్ డిసెంబర్ 11న జరగనున్న నేపథ్యంలో అధికారులు పూర్ణసిద్ధతతో ఉండాలని ఆదేశించారు.

ఇక ఎన్నికల విధుల్లో పనిచేసే ప్రభుత్వ సిబ్బందికి ఓటు హక్కు వినియోగం కోసం పోస్టల్ బ్యాలెట్ సదుపాయం అందుబాటులోకి వస్తోంది. ఫారం%-%14 ద్వారా ఇప్పటికే దరఖాస్తు చేసిన వారికి పోస్టల్ బ్యాలెట్ పంపుతున్నామని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తెలిపారు.
పోస్టల్ బ్యాలెట్ పొందలేని వారు తమ ఏపిక్ కార్డు, ఫారం%-%14 మరియు ఎన్నికల ఉత్తర్వులతో తమ ఓటు హక్కు ఉన్న మండలంలో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ కేంద్రాల్లో నేరుగా ఓటు వేయవచ్చు.

ఈ కేంద్రాలు జిల్లాలో దశలవారీగా క్రింద తెలిపిన తేదీల్లో ఉదయం 10:30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు పనిచేస్తాయి: డిసెంబర్ 8: గండీడ్, మహమ్మదాబాద్, నవాబుపేట, రాజాపూర్, మహబూబ్‌నగర్, డిసెంబర్ 12: హన్వాడ, చిన్నచింతకుంట, దేవరకద్ర, కౌకుంట్ల, కోయిలకోండ, మిడ్జిల్, డిసెంబర్ 15: అడ్డాకల్, మూసాపేట్, భూత్పూర్, బాలానగర్, జడ్చర్ల
పోస్టల్ బ్యాలెట్ సదుపాయం ఎన్నికల విధుల్లో ఉన్న ప్రభుత్వ ఉద్యోగులకు మాత్రమే వర్తించనుందని కలెక్టర్ స్పష్టం చేశారు.

ఈ రెండు నిర్ణయాలు ఎన్నికల పారదర్శకత, నిర్వాహణ నాణ్యత మరియు ఓటు హక్కు భద్రతను బలోపేతం చేస్తాయని అధికారులు తెలిపారు.
సమీక్షలో అదనపు జిల్లా కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, ఇంచార్జ్ డిపిఓ వెంకట్ రెడ్డి, ట్రైనీ డిపిఓ నిఖిల, ఆర్డీవో నవీన్ మరియు మాస్టర్ ట్రైనర్ శ్రీకాంత్ పాల్గొన్నారు.

### మహబూబ్‌నగర్ కాంగ్రెస్‌లో నూతన ఉత్సాహంతో పార్టీ బలోపేతానికి

## అందరం కలిసికట్టుగా పని చేద్దాం

కార్యాలయంలో సభ జరిగింది.
ఈ సందర్భంగా మాట్లాడిన సంజీవ్ ముదిరాజ్
"కాంగ్రెస్ పార్టీని గ్రామ స్థాయిలో బలోపేతం చేయాలంటే పాత కొత్త అనే తేడా లేకుండా, అందరూ ఒక్కటిగా పనిచేయాలి. పార్టీ సంకల్పం – ప్రజల సంక్షేమం, అభివృద్ధి మంత్రం" అని అన్నారు.జిల్లాలో ఐఐటి, ఇంజనీరింగ్ మరియు లా కళాశాలల స్థాపన కాంగ్రెస్ ప్రభుత్వ కృషిఫలమని ఆయన గుర్తుచేశారు. రానున్న పదేళ్లలో మహబూబ్‌నగర్ జిల్లాను విద్యారంగంలో ఆదర్శంగా మలుస్తామన్న నమ్మకాన్ని వ్యక్తం చేశారు.ఎంఎల్ఏలు యెన్నం శ్రీనివాస్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, అనిరుద్ధ రెడ్డి, ఏఐసిసి సభ్యులు చల్లా వంశీచంద్ రెడ్డి, రాష్ట్ర ఫైనాన్స్ మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి మిథున్ రెడ్డి, ముడా చైర్మన్‌లక్ష్మణ్ యాదవ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మారేపల్లి సురేందర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ మల్లు నరసింహారెడ్డి లు నూతన అధ్యక్షుడిని అభినందించారు.ఈ సందర్భంగా మాట్లాడిన నాయకులు
"ఇకపై కాంగ్రెస్‌లో విభేదాలకు చోటు లేదు. ఏకత్వంతో పనిచేస్తే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ విజయపతాక ఎగురవేస్తుంది" అని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో పెద్ద ఎత్తున ర్యాలీలు, నినాదాలు, యువత పాల్గొనడం పార్టీ పట్ల ప్రజల్లో కొత్త ఆశా వాతావరణాన్ని సృష్టించింది. ఈ వేడుక మహబూబ్‌నగర్ కాంగ్రెస్‌కు కొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టినట్లుగా పార్టీ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బెక్కరి అనిత మధుసూదన్ రెడ్డి, కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు భీమకవి వసంత రాఘవేందర్ రాజు, మున్సిపల్ మాజీ చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్, వివిధ ప్రాంతాల నుంచి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు సంజీవ్ ముదిరాజ్ అభిమానులు భారీగా తరలివచ్చారు.

## పోలింగ్ నిర్వహణపై పూర్తి అవగాహన అవసరం

గద్వాల : జోగులాంబ గద్వాల జిల్లా:గ్రామపంచాయతీ ఎన్నికల్లో విధులు నిర్వర్తించే అధికారులకు పోలింగ్ నిర్వహణపై పూర్తి అవగాహన అవసరమని జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ అన్నారు.మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ విధులు నిర్వహించే రిటర్నింగ్, ప్రిసైడింగ్ అధికారులకు శుక్రవారం గద్వాలలోని ప్రభుత్వ అభ్యసన, బాలికల ఉన్నత పాఠశాలల్లో నిర్వహిస్తున్న రెండో దశ శిక్షణను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆయా గ్రామ పంచాయతీల ఐదేళ్ల అభివృద్ధికి ఎన్నుకునే సర్పంచి, వార్డు సభ్యుల పదవులకు నిర్వహిస్తున్న ఈ ఎన్నికలను విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. పోలింగ్ లో ప్రతి ఒక్క ఓటు ముఖ్యమేనని తెలుసుకోవాలన్నారు. ఓటర్లు తమ ఓటు గల్లంతయిందని, ఇతర సమస్యలు చెప్పకుండా ముందుగానే పకడ్బందీ చర్యలు చేపట్టాలన్నారు. పోలింగ్ నిర్వహణకు సంబంధించి ఏమైనా సందేహాలు ఉంటే ముందుగానే మాస్టర్ ట్రైనర్స్ ను అడిగి పరిష్కరించుకోవాలన్నారు. ఈ శిక్షణలో బ్యాలెట్ బాక్స్‌లను తెప్పించి మాదిరి పోలింగ్ కూడా చేస్తారన్నారు. ఎన్నికల విధులు నిర్వర్తించే జోగులాంబ గద్వాల జిల్లాకు చెందిన అధికారులకు మొదటి
విడత ఎన్నికలు జరిగే ఆయా మండలాల్లోని గ్రామాల్లో ఓటు హక్కు ఉంటే ఫామ్ 14 ఇవ్వడం జరుగుతుందని, ఈ దరఖాస్తులను పూరించి సంబంధిత ఎంపీడీవో కార్యాలయాల్లో అందజేస్తే ఈనెల 8వ తేదీన పోస్టల్ బ్యాలెట్ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ జిల్లాలో విధులు నిర్వహిస్తున్న ఇతర జిల్లాలకు చెందిన సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ కోసం తమ జిల్లాల్లోనే దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందన్నారు. ఎన్నికల విధులు నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బంది ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం లేకుండా జాగ్రత్తగా అన్ని అంశాలపై అవగాహన పెంపొందించుకోవాలన్నారు. ప్రశాంత వాతావరణంలో గ్రామ పంచాయతీ ఎన్నికలను విజయవంతం చేసేందుకు జిల్లా యంత్రాంగం సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. అనంతరం శిక్షణకు హాజరైన అధికారుల హాజరు పట్టికను పరిశీలించి నిర్వాహకులకు తగు సూచనలు చేశారు. ఈ పర్యటనలో గద్వాల ఎంపీడీవో శైలజ, ఎంఈఓ శ్రీనివాస్ గౌడ్, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## గద్వాల జోన్ డీఐజీని మర్యాదపూర్వకంగా కలిసిన ఎస్పీ సంగ్రామ్ సింగ్

**నాగర్ కర్నూల్ :: 05 డిసెంబర్ప్రజా జ్యోతి**
నాగర్ కర్నూల్ జిల్లా నూతన ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్. సంగ్రామ్ సింగ్ 'జి' పాటిల్‌శుక్రవారం ఉదయం జోగులాంబ గద్వాల జోన్ డీఐజీ ఎల్.హెచ్.చౌహాన్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసారు.అనంతరం జిల్లా ఎస్పీకి డీఐజీ శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం జిల్లాలో క్రైమ్ రేట్‌పై అధికారులతో చర్చించినడి ఐ జి నేరాల నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలపై,మూడు విడతల్లో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల ఏర్పాట్లపై,ఎన్నికల సందర్భంగా శాంతి%-%భద్రతలపై ప్రత్యేక దృష్టి సారించాలని,ప్రజల రక్షణ,చట్టం%-%సదస్సు పరిరక్షణ,ప్రభుత్వ కార్యక్రమాల అమలు,పర్యవేక్షణ అంశాలపై సమీక్షించారు.

## ధాన్యం కొనుగోళ్లలో రైతులు ఇబ్బంది పడకుండా చూడాలి

వనపర్తి : వనపర్తి మండలంలోని చిన్నంగుట్పల్లి, మరియు గోపాల్‌పేట మండలంలోని బుద్ధారం కేంద్రాలను శుక్రవారం జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్యానాయక్ సందర్శించి, కొనుగోలు ప్రక్రియ, ధాన్యం నాణ్యత, రికార్డుల నిర్వహణను పర్యవేక్షించారు.అదనపు కలెక్టర్ మాట్లాడుతూ కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించిన వివరాలను ప్రతిరోజూ కచ్చితంగా రిజిస్టర్‌లో నమోదు చేయాలన్నారు. ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే ఆన్‌లైన్ టాబ్ ఎంట్రీని తక్షణమే పూర్తి చేయాలని సూచించారు. కేంద్రంలో ధాన్యం నిల్వ ఉండకుండా, కంటా (తూకం) వేసిన వెంటనే ఆలస్యం చేయకుండా లారీలలో రైస్ మిల్లులకు తక్షణమే పంపాలని సూచించారు. కేంద్రాలలో ఎక్కడా గన్నీ సంచులు (గోనె సంచులు) కొరత లేకుండా చూసుకోవాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రంలో ఏ ఒక్క రైతు క ూడా ఇబ్బంది గురికాకుండా వారికి అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పించి, కొనుగోలు ప్రక్రియను సజావుగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు.ధాన్యం కొనుగోలులో నిర్లక్ష్యం వహించినా, రైతులకు ఇబ్బంది కలిగించినా సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని అదనపు కలెక్టర్ హెచ్చరించారు.

### పోలింగ్ మెటీరియల్ పంపిణీకి

## అన్ని ఏర్పాట్లు చేయాలి

మహబూబ్ నగర్,: మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా శుక్రవారం రాజా పూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి సందర్శించారు.జడ్.పి.ఉన్నత పాఠశాలలో పోలింగ్ మెటీరియల్ పంపిణీ కి ఏర్పాట్లను పరిశీలించి అధికారులతో చర్చించి కలెక్టర్ సూచనలు చేశారు.జడ్.పి.ఉన్నత పాఠశాలలోపోలింగ్ మెటీరియల్ పంపిణీకి ఎటు వంటి ఇబ్బంది లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.పోలింగ్ సిబ్బంది సంఖ్య కు సరిపడా బస్సులు ఏర్పాటు చేయాలని,వారికి బోజన సదుపాయం,పార్కింగ్ ఏర్పాట్లు చేయాలని ఎం పి.డి ఓ కు ఆమెసూచించారు.మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహణకు అవసరమైన పోలింగ్ సామాగ్రి పంపిణీ సజావుగా నిర్వహించాలని ఆదేశించారు.అనంతరం ఎం.పి.డి.ఓ కార్యాలయంలో పోస్టల్ బ్యాలెట్ గురించి చర్చించారు.ఎన్నికల విధులలో ఉన్న సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ పంపిణీ చేసి వినియోగించుకునేలా చూడాలని తెలిపారు మండలంలో ఓ.పి.ఓల మరోసారి శిక్షణ నివ్వాలని అన్నారు. గ్రామాలలో ఎఫ్ ఎస్ టి బృందాలు మోడల్ కోడ్ అమలు పర్యవేక్షణ నిర్వహించాలని తహశీల్దార్ కు సూచించారు.



# వీపనగండ్ల గ్రామ అభివృద్ధి తమ లక్ష్యం.

**అభివృద్ధికి ఆమడ దూరంలో వీపనగండ్ల.**

**గ్రామ అభివృద్ధి కోసం మీ ముందుకు వస్తున్న ఆశీర్వదించండి.**

**వీపనగండ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్**

స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థిగా మీసాల రేణుక ఎల్లేష్ నామినేషన్ దాఖలు దశాబ్దాల కాలంగా వీపనగండ్ల గ్రామం అభివృద్ధికి నోచుకోలేదని, గ్రామ అభివృద్ధి కోసం, సర్పంచ్ అభ్యర్థిగా మీ ముందుకు వస్తున్నాను, నాకు ఓటు వేసి నన్ను గెలిపించాలని, మీసాల రేణుక ఎల్లేష్ గ్రామ ప్రజలను కోరారు. శుక్రవారం వీపనగండ్ల గ్రామ అభివృద్ధి కొరకు సర్పంచ్ అభ్యర్థిగా, తెలంగాణ దండోరా వ్యవస్థాపక అధ్యక్షులు మీసాల రామన్న మాదిగ బలపరిచిన అభ్యర్థి, మీసాల రేణుక ఎల్లేష్ నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా మీసాల రాము మాట్లాడుతూ విద్యావంతురాలైన గ్రామ ఆడపడుచు, మీసాల రేణుక ఎల్లేష్, సర్పంచ్ అభ్యర్థిగా మీ ముందుకు వస్తున్నారని వారిని ఆశీర్వదించి మీ అమూల్యమైన ఓట్లు వేసి గెలిపించాలని గ్రామ ప్రజలను కోరారు. గ్రామ స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థి మీసాల రేణుక ఎల్లేష్ మాట్లాడుతూ గ్రామంలో ఎన్నో సమస్యలు ఉన్నాయని తనను సర్పంచ్ గా గెలిపిస్తే మీ అందరితో కలిసి ఉండి, గ్రామ అభివృద్ధి, మౌలిక వసతులు, మహిళ సాధికారత, విద్య, ఆరోగ్య, వివిధ సమస్యలను, గ్రామ ప్రజలందరి సహకారంతో, మీ అందరికీ



అందుబాటులో ఉండి సేవకురాలుగా గ్రామ అభివృద్ధి ఎజెండాగా ముందుకు సాగుతారని హామీ ఇచ్చారు. గ్రామ అభివృద్ధి కోసం తనను సర్పంచ్ గా గెలిపించాలని పేర్కొన్నారు. గత ఎన్నికలలో మీసాల ఎల్లేష్ సర్పంచ్ గా పోటీ చేసిన విషయం అందరికీ తెలిసిందే. ఈ కార్యక్రమంలో మీసాల ఎల్లేష్, మీసాల రాముడు, దయ్యపు గంగులయ్య, మల్లమ్మ, ఈశ్వరమ్మ, చెన్నమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# అంగవైకల్యం గల వారితో ప్రేమతో మెలగాలి





## -లీగల్ ఎయిడ్ కౌన్సిల్ శ్రీరామ్ ఆర్య

**నాగర్ కర్నూల్ : 05 డిసెంబర్ ప్రజా జ్యోతి**

రాష్ట్ర హైకోర్టు ఆదేశానుసారం జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ నాగర్ కర్నూల్ చైర్మన్ మరియు సెక్రెటరీ ఆదేశాల మేరకు శుక్రవారం తెలకపల్లి గ్రామపంచాయతీలోని మహాత్మ జ్యోతిబా పూలే బీసీ గురుకుల రెసిడెన్షియల్ బాలికల పాఠశాలలోనిర్వహించిన నాల్సా లీగల్ సర్వీసెస్ పర్సన్స్ విత్ మెంటల్ ఇల్నెస్ %ಡ% పర్సన్స్ విత్ ఇంటలెక్చువల్ డిజబులిటీస్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగాడిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ శ్రీరామ్ ఆర్య హాజరయ్యారు. ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ మానసిక వైఫల్యం చెందిన వ్యక్తుల పట్ల సమాజం సహృద్భావంతో మెలిగి వారికి అన్ని రకాలుగా సహాయపడాలని అన్నారు. మన భారతదేశంలో వికలాంగుల హక్కుల చట్టం 2016 ను భారత పార్లమెంట్ ఆమోదించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చట్టంలోని అన్ని హక్కులను అమలు చేయడం వారి బాధ్యత అని అన్నారు. వ్యక్తిగత హెూదా, గౌరవం, స్వేచ్ఛ సొంత నిర్ణయాలు కల్పించడానికి వివక్ష చూపరాదని, వ్యక్తులలో ఉండే తేడాలను, వైకల్యాన్ని మనుషుల మధ్య ఉన్న తేడా మానవతాపరంగా ఉండే వైవిధ్యంలో భాగంగా చూసి అంగీకరించి గౌరవించాలన్నారు.

వైకల్యంగల వ్యక్తులను హింసించినా, క్రూరంగా ప్రవర్తించిన, అసహ్యంగా మాట్లాడి అగౌరవపర్చినాజైలు శిక్ష ఉంటుందన్నారు. ప్రకృతి వైపరీత్యాల నుండి, ప్రమాదాల నుండి వైకల్యంగల వ్యక్తులను ఇతర వ్యక్తులతో సమానంగా రక్షణ కల్పించాలనిఅన్నారు. వారికి కూడా ఓటు హక్కు ఉంటుందని సంతానఉత్పత్తి కుటుంబ నియంత్రణ విషయంలో తగిన సమాచారంపై అవగాహన కల్పించాలని, వికలాంగులు తమ సమస్యల గురించి ఉచిత టోల్ ఫ్రీ నెంబర్ 14416 కు ఫోన్ చేసి సహాయంపొందాలని ఇతర సమస్యలు, సందేహాలకు ఉచితన్యాయ సలహాలు, సూచనలకు టోల్ ఫ్రీ నెంబర్ 15100 కు ఫోన్ చేసి లబ్ధి పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ లక్ష్మయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పత్రికా సోదరులు పాల్గొన్నారు.

# బిజెపి పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన చాగాపురం యువకులు

## -గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం





**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) డిసెంబర్ 05:**

గ్రామపంచాయతీసర్పంచ్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా భారీ ఎత్తునఇటిక్యాల మండలం చాగపురం గ్రామంలో పరశురాముడు తో పాటు 40 మంది బిజెపి యువకులు బిజెపి పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో శాంతినగర్ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అలంపూర్ మాజీ ఎమ్మెల్యే ఏఐసీసీ కార్యదర్శి డాక్టర్. ఎస్. ఏ. సంపత్ కుమార్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

ఈ కార్యక్రమంలో ఇటిక్యాల మండలాధ్యక్షుడు రుక్మందర్ రెడ్డి, ఇటిక్యాల కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ సభ్యులు చందు, లింగన్న, అల్లాబాకస్, ఆంజనేయులు, గొల్ల రామకృష్ణ, గోవర్ధన్, తదితరులు పాల్గొన్నారు.

# గుణ్ముక్ల గ్రామంలో అంగరంగ వైభవంగా శ్రీ శ్రీ శ్రీ కడప రాయ స్వామి రథోత్సవం

**5-డిసెంబర్ ధన్వాడ (ప్రజా జ్యోతి)**

నారాయణపేట్ జిల్లా ధన్వాడ మండలానికి చెందిన గుణ్ముక్ల గ్రామంలో శుక్రవారం తెలవారు జామున శ్రీ శ్రీ శ్రీ కడప రాయ స్వామి రథోత్సవం భక్తిశ్రద్ధలతో వైభవంగా జరిగిందిప్రతీ ఏటా నిర్వహించే ఈ ఉత్సవానికి ఈసారి కూడా పరిసర గ్రామాల నుండి భారీగా భక్తులు తరలివచ్చారు రథాన్ని తాళ్లతో లాగుతూ భక్తులు నిండైన భక్తిభావంతో పాల్గొన్నారు గ్రామ పెద్దలు స్థానిక యువకులు సమితి సభ్యులు భజన మండలి కలిసి కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారుగ్రామంలో ప్రత్యేక అలంకరణలు మంగళవాయిద్యాలు హారతులతో సందేహరహితంగా ఉత్సవం ఉత్సాహంగా కొనసాగింది





# ఏకగ్రీవంగా ఎన్నికైన గవినోళ్ల శ్రీనివాస్‌కు ఘన సన్మానం

## విఠలాపూర్ బీఆర్ఎస్ యువనాయకులు

**దామరగిద్ద డిసెంబర్ 5 (ప్రజాజ్యోతి):**

దామరగిద్ద మండలం బాపన్‌పల్లి గ్రామ సర్పంచ్‌గా సామాజిక కార్యకర్త తెలంగాణ ఉద్యమకారుడు గవినోళ్ల శ్రీనివాస్ స్థానిక ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆయన ఎన్నికపై గ్రామంలో ఆనందోత్సాహాలు వెల్లివిరిశాయి. ఈ సందర్భంగా విఠలాపూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ యువ నాయకులు శుక్రవారం శ్రీనివాస్‌ను శాలువాతో ఘనంగా సన్మానించారు. సర్పంచ్ పదవిలో ఆయన ప్రజలకు అంకితభావంతో సేవలందించాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ గ్రామాభివృద్ధి కోసం నిరంతరం కృషి చేసిన వ్యక్తికి దక్కిన గౌరవం అని అన్నారు. శ్రీనివాస్ నాయకత్వంలో బాపన్‌పల్లి మరింత ప్రగతి సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ దామరగిద్ద మండల అధ్యక్షుడు జి. సుభాష్ గట్రెడ్డి పల్లి రాంరెడ్డి ఉలిగుండం డీలర్ కిష్టారెడ్డి యువ నాయకులు గుట్టల కృష్ణా రవిశంకర్ ముత్యప్ప నర్సిములు జగదీశ్ తదితరులు పాల్గొని అభినందనలు తెలియజేశారు.



# ఎదిరించేవాడు లేకపోతే బెదిరించేవాడిది రాజ్యమౌతుంది

-ప్రజల హక్కులను ఎదిరించిన వారిని నిలదీయడమే ప్రజల కర్తవ్యం
-అన్యాయం చేసిన వాళ్లకు లొంగవద్దు తప్పు చేసిన అధికారులకు భయపడవద్దు
-అప్పుడే ప్రజాస్వామ్యంలో ప్రజా నాయకుడు
-పదవుల్లో కూర్చున్న వారి కంటే ఎక్కువ బాధ్యత సామాన్యుడిది పదవి లేకపోయినా మనిషికి ధైర్యం కావాలి
-చట్టసభలో కుర్చీ లేకపోయినా మాటల్లో గర్జన ఉండాలి
-సంఘటన స్థలాన్ని పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి





**కొల్లాపూర్ డిసెంబర్ 5 ప్రజా జ్యోతి**

మున్సిపాలిటీ పట్టణ 6వ వార్డు పరిధిలో ఉన్న మీయేటి కురుమయ్య తన జీవనోపాధి కోసం కూరగాయల డబ్బాను ఇంటి ముందర ఎవరికి ఇబ్బంది కలగ కుండా ఏర్పాటు చేసుకొని కూరగాయలు అమ్ముకుంటూ జీవనో పాధి కోసం పెట్టుకున్న డబ్బాను అధికార పార్టీ అండదండలతో కాంగ్రెస్ పార్టీకి చెందిన కొందరు నాయకులు సదరు బాధితుడు మీయేటీ.కురుమయ్య అతని కుమారుడు మహేష్ కథనంమేరకు,బెదిరింపులకు దిగుతూ డబ్బాను తొలగించాలని వార్నింగ్ ఇవ్వడం జరిగిందని కొల్లాపూర్ మాజీ శాసనసభ్యులు హర్షవర్ధన్ రెడ్డి కి బాధితులు విషయాన్ని వివరించారు. మాజీ ఎమ్మెల్యే సంఘటన స్థలాన్ని పరిశీలించి ఇరువైపులా ఉన్న ఇండ్ల యజమానులను అడిగి జరిగిన సంఘటన తెలుసుకున్నారు. అయితే వాళ్ళు చెప్పిన వివరాల మేరకు ఎల్లూరు గ్రామపంచాయతీలో దళిత సామాజిక వర్గానికి చెందిన ఒక మహిళ (శశికళ) సర్పంచిగా పోటీ నిలబడిన అభ్యర్థికి ముదిరాజ్ కులానికి చెందిన మీయేటి కురుమయ్య సపోర్టింగ్ చేస్తున్నాడని అధికార పార్టీ వర్గీయులు పసి కట్టారు విషయం తెలిసిన తరువాత ఆయనను ఏ విధంగా అయినా అక్కడి నుండి తొలగిస్తే నిలబడిన సర్పంచ్ అభ్యర్థికి మద్దతుగా ఉండడు అని భయంతోగురిచేశారని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశారు మాజీ ఎమ్మెల్యేకు అధికార పార్టీ నాయకులు హైడ్రా లెవెల్ లో పూర్తిగా డబ్బాను ధ్వంసం చేసి తొలగించడం సరికాదు అని భారత రాజ్యాంగ విలువల ప్రకారంగా ఓటు హక్కు సమానంగా స్వేచ్ఛ ఎవరికైనా ఉంటది అని ఇలా బెదిరింపులకు పాలు పడితే రాజులు పడే ప్రసక్తే లేదు యుద్ధానికి అయినా సిద్ధమని మాజీ శాసనసభ్యులు హర్షవర్ధన్ రెడ్డి మాట్లాడారు. కూరగాయల డబ్బాను తొలగించిన బాధితులకు హెచ్చరించారు. అయితే ఈ సందర్భంగా హర్షవర్ధన్ రెడ్డిమాట్లాడుతూ, అధికార పార్టీ నాయకులు కొల్లాపూర్ నియోజక వర్గంలో చేస్తున్న అరాచకాలు రోజురోజుకు ఎక్కువ అవుతున్నాయని ఎన్నికలు వస్తూ ఉంటాయి పోతూ ఉంటాయి ప్రజా ప్రతినిధులు ఐదు సంవత్సరాలకు ఒకసారి వస్తూ ఉంటారు మారుతారు పోతారు కానీ మానవత్వంతో ఆలోచన చేయాలి ఇలాంటి బెదిరింపు అరాచకాలకు ఏనాటికి వెనుకడుగు వేయని ప్రతిపక్ష పార్టీ ఎప్పటికైనా ప్రజల పక్షాన పోరాడి ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను ప్రజల అందే విధముగా టిఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రజల పక్షాన నిలబడతారని మాట్లాడారు. టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు నాయకులు ఇలాంటి బెదిరింపులకు బెదిరే ప్రసక్తే లేదని హర్షవర్ధన్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. తక్షణమే నగర పంచాయతీ కమిషన్.కి ఫిర్యాదు చేయవలసిందిగా బాధితులకు హర్షవర్ధన్ రెడ్డి సూచించారు నగర పంచాయతీ కమిషనర్ ప్రజల పక్షాన ఉండి ప్రజలకు న్యాయం చేయాలని తప్ప పాలకవర్గానికి కొమ్ముకాసే విధంగా పనిచేయవద్దని మాజీ ఎమ్మెల్యే బీర%శీ% వర్షావర్ధన్ రెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు కార్యకర్తలు బాధితులు తదితరులు పాల్గొన్నారు.

# డిసెంబర్ 8వ తారీఖున మహాసభను జయప్రదం చేయండి



**గద్వాల (ప్రజా జ్యోతి) డిసెంబర్ 05:**

గద్వాల్ జిల్లా కేంద్రంలో ఐఎఫ్టియు ఆఫీసులో కడపత్రిక విడుదల చేస్తూ జమ్మిచేడు కార్తీక్ మాట్లాడుతూ..గద్వాల జిల్లా కేంద్రంలో వాల్మీకి భవన్ లో 8వ తేదీన జరుగబోయే జిల్లా మహసభను జయప్రదం చేయాలని అంత మాత్రమె కాకుండా కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని,8 గంటల పని విధానమే కొనసాగించాలని,2024 జనాభా ప్రకారం ఉద్యోగ సిబ్బందిని నియమించి పని ఒత్తిడి తగ్గించాలని, ఐఎఫ్టియు ఆధ్వర్యంలో పోరాటాలు చేస్తుందని అన్నారు.పెరిగే ధరలకు కనీస వేతనాలు 26,000 కు సవరించి అమలు చేయాలి అన్నారు.పని భారం తగ్గించాలి అదునపు భారం తగ్గించాలి అధునిక సిబ్బందిని నియమించాలి డిమాండ్ చేశారు.గ్రామపంచాయతీ కార్మికులను తొలగించడం ఆపాలి అని కోరారు. గ్రామపంచాయతీ కార్మికులకు రెగ్యులర్ రేట్ చేయాలి తెలిపారు.

## విద్యార్థులకు రుచికరమైన ఆహారాన్ని అందజేయాలి

**జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి అక్బర్ పాష**





**గద్వాల డిసెంబర్ 05(ప్రజా జ్యోతి డివిజన్):**

వసతి గృహ విద్యార్థులకు శుభ్రతతో కూడిన రుచికరమైన ఆహారాన్ని అందజేయాలని జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి అక్బర్ పాషా అన్నారు.శుక్రవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బీసీ బాలికల వసతి గృహాన్ని జిల్లా బిసి సంక్షేమ శాఖ అధికారి ఆకస్మికంగా తనిఖీ చేశారు.వసతి గృహంలోని వంటగదిని,స్టోర్ రూమ్ ను పరిశీలించారు.విద్యార్థులతో కలిసి అల్పాహారం తిన్నారు. వసతి గృహాన్ని చక్కగా నిర్వహిస్తుండడంతో సంతృప్తి వ్యక్తం చేశారు.విద్యార్థులు చదువులో రాణించి 100% ఫలితాలు సాధించాలని సూచించారు.జిల్లాలో ఇటీవల కొన్ని వసతి గృహాల్లో ఆహారం కలుషితమై విద్యార్థులు కొందరు అస్వస్థతకు గురైన సంఘటనలను దృష్టిలో ఉంచుకొని అలాంటివి పునరావృతం కాకుండా తరచూ ఆకస్మిక తనిఖీలు చేస్తూ,తగు చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు.

# ఇప్పలపల్లి రాజకీయాల్లో కొత్త జోరు

## మంగి ఆశకు పెరుగుతున్న ప్రజాదరణ



**మహబూబ్‌నగర్, డిసెంబర్ 5 ( ప్రజాజ్యోతి )**

మహబూబ్ నగర్ మండలంలోని ఇప్పలపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మంగి ఆశ ప్రజల్లో విస్తృత ఆదరణను సంతరించుకుంటున్నారు. గ్రామ రాజకీయాల్లో కొత్త ఊపుని తీసుకువచ్చిన ఆమె ప్రచారం ప్రతిరోజూ వేగం అందుకుంటుండగా, గ్రామస్థుల మధ్య ఆమె నాయకత్వంపై చర్చలు మరింత ఉత్కంఠను కలిగిస్తున్నాయి.గ్రామ పర్యటనలో భాగంగా మంగి ఆశ మహిళలు, రైతులు, యువత, వృద్ధులతో ప్రత్యక్షంగా మమేకమవుతూ సమస్యలు అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో తాగునీటి సమస్య, రహదారి మరమ్మతులు, సాగునీటి సదుపాయాలు, ప్రాథమిక వసతుల లేమి వంటి పలు సమస్యలను స్థానికులు ఆమె దృష్టికి తీసుకురాగా వాటి పరిష్కారంపై ఆమె స్పష్టమైన హామీలు ఇవ్వడం ప్రజల్లో నమ్మకాన్ని పెంచుతోంది. గ్రామ అభివృద్ధి కోసం పారదర్శకత, సమగ్రత మరియు ప్రజాభిమానమే తాను అనుసరించే మూడు ప్రధాన సూత్రాలని మంగి ఆశ తెలిపారు. "ఇప్పలపల్లి అభివృద్ధి ప్రజల చేతుల్లో ఉండాలి. ప్రతి నిర్ణయంలో గ్రామస్తులే భాగస్వాములు కావాలి," అని ఆమె స్పష్టం చేశారు.

## కుంభం శివకుమార్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన తండా సర్పంచ్ శరణ్ నాయక్

**దామరగిద్ద డిసెంబర్ 5(ప్రజాజ్యోతి):**

దామరగిద్ద మండలం పరిధిలోని దామరగిద్ద తండా గ్రామ పంచాయతీ సర్పంచ్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైన శరణ్ నాయక్ శుక్రవారం నారాయణపేటలోని సివిఆర్ భవన్‌లో మాజీ డీసీసీ అధ్యక్షుడు కుంభం శివకుమార్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శరణ్ నాయక్‌ను శాలువతో సత్కరించి మిఠాయిలు తినిపిస్తూ ఘనంగా సన్మానించారు. ప్రజల మద్దతుతో ఏకగ్రీవ విజయం సాధించిన శరణ్ నాయక్‌కు శుభాకాంక్షలు తెలుపుతూ గ్రామాభివృద్ధి దిశగా నిరంతర కృషి చేయాలని కుంభం శివకుమార్ రెడ్డి ఆకాంక్ష వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కార్యకర్తలు శరణ్ నాయక్ అనుచరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.



## "ఇండిపెండెంట్ అభ్యర్థిగా దేవమ్మ-చంద్రయ్య నామినేషన్



**చిన్నంబావి డిసెంబర్ 05 (ప్రజాజ్యోతి)**

చిన్నంబావి మండల పరిధిలోని పెద్ద మారూ ర్ గ్రామ పంచా యతీకి స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థిగా కేతపగ దేవమ్మ చంద్రయ్య శుక్రవారం నామినేషన్ దాఖలు చేశారు. పెద్ద మారూర్ క్లస్టర్‌లో ఉన్న నామినేషన్ కేంద్రంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి వద్ద దేవమ్మ చంద్రయ్య నామినేషన్ పత్రాలను సమర్పించారు.నామినేషన్ కార్యక్రమానికి పలువురు స్థానిక నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో హాజరై అభ్యర్థికి తమ మద్దతును తెలియజేశారు. కార్యక్రమం ఉత్సాహభరితంగా, శాంతియుతంగా కొనసాగింది.

# పోతన్‌పల్లిలో అబ్దుల్ ఖాదర్ ప్రభావం పెరుగుదల

### ప్రజల్లో నమ్మకం, రాజకీయాల్లో కొత్త ఊపు



**మహబూబ్‌నగర్, డిసెంబర్ 5 ( ప్రజా జ్యోతి )**
పోతన్‌పల్లి గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి అబ్దుల్ ఖాదర్‌కు మద్దతు వేగంగా పెరుగుతోంది. గ్రామవ్యాప్తంగా ఆయన పర్యటనలు, ఇంటింటి ప్రచారం, ప్రజలతో జరిపే సమావేశాలు గ్రామ రాజకీయాలకు నూతన శక్తిని తెచ్చాయి. ముఖ్యంగా అత్యవసర తరుణాల్లో వెంటనే స్పందించే వ్యక్తి అని గ్రామస్థులు అభిప్రాయపడటం ఆయనకు ప్రత్యేక గుర్తింపును తీసుకువచ్చింది. పలువురు గ్రామస్తుల అభిప్రాయం ప్రకారం ం అర్ధరాత్రైనా సమస్య వచ్చినా తక్షణమే స్పందించి సహాయం అందించడమే అబ్దుల్ ఖాదర్ ప్రజల్లో నమ్మకం పెరగడానికి ప్రధాన కారణమని పేర్కొంటున్నారు. గతంలో అనేక సందర్భాల్లో చూపిన స్పందన, సేవ భావం స్థానికుల మనసుల్లో స్థిరమైన ముద్ర వేసింది. గ్రామంలోని హిందూ%–%ముస్లిం సౌహార్దానికి అబ్దుల్ ఖాదర్ ఒక వంతెనగా నిలుస్తున్నారని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. మత, కుల భేదాలు లేకుండా అందరితో కలిసిమెలిసి వ్యవహరించే ఆయన ధోరణి గ్రామంలో సమగ్రతకు దోహదపడుతుందని విశ్లేషకులు చెబుతున్నారు.పోతన్‌పల్లిలో అభివృద్ధి ప్రణాళికలను అబ్దుల్ ఖాదర్ గ్రామస్థులకు సవివరంగా వివరిస్తున్నారు. తాగునీటి సౌకర్యాలు, రహదారి మరమ్మతులు, మౌలిక వసతుల విస్తరణ, ప్రజా సేవల మెరుగుదల వంటి అంశాలపై ఆయన హామీలు ప్రజల్లో ఆశలు పెంచుతున్నాయి.ప్రస్తుతం గ్రామంలో ఎన్నికల సందడి జోరుగా సాగుతోంది. వివిధ వర్గాల ప్రజలు అబ్దుల్ ఖాదర్‌తో భేటీ అవుతూ తమ అభిప్రాయాలు పంచుకోవడం, సమస్యలు మాధ్యమం ద్వారా కాకుండా నేరుగా వినడం ఆయనకు గ్రామ వ్యాప్తంగా మద్దతు పెరుగుతోందనే సంకేతాలు ఇస్తోంది.

# మహిళా శక్తి బలపడితే మహబూబ్‌నగర్ బలపడుతుంది

### : ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి






**మహబూబ్ నగర్ డిసెంబర్ 05 ( ప్రజా జ్యోతి బ్యూరో )**
మహిళా సాధికారతను ప్రధాన లక్ష్యంగా పెట్టుకుని మహబూబ్‌నగర్‌లో అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తున్నామని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. మహబూబ్‌నగర్ ఫస్ట్ ఆధ్వర్యంలో గృహిణులు, అవివాహిత మహిళలకు ఎమ్మెల్యే తన స్వంత నిధులతో ఉచితంగా అందిస్తున్న నైపుణ్య శిక్షణకు సంబంధించిన మెటీరియల్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గత మూడు బ్యాచ్‌లలో శిక్షణ పొందిన సుమారు 1000 మంది మహిళలు తమ తమ రంగాల్లో స్థిరపడటం మహబూబ్‌నగర్‌లో మహిళా ఆత్మవిశ్వాసానికి నిదర్శనమన్నారు. ఈ మహిళలు స్వయం ఉపాధి అవకాశాలను మాత్రమే పొందలేదు, ఇతరులకు ఉపాధి కల్పిస్తూ స్థానిక ఆర్థిక వ్యవస్థలో కొత్త ప్రేరణగా మారారు అని చెప్పారు. “మహిళలను ఆర్థికంగా బలపరచడం తన సంకల్పం అని ఆయన స్పష్టం చేశారు. మహిళా శక్తి బలపడితే మహబూబ్‌నగర్ బలపడుతుందన్నారు. శిక్షణ, నైపుణ్యం, ఉపాధి ఇవి మూడు కలిసి వారి జీవితాల్లో శాశ్వత మార్పు తీసుకొస్తాయి.” అని ఆయన చెప్పారు. మహబూబ్‌నగర్ అభివృద్ధిలో మహిళల భాగస్వామ్యాన్ని పెంపొందించేందుకు, వచ్చే 10 ఏళ్లలో 20 వేల మందికి నైపుణ్య శిక్షణ అందించాలనే లక్ష్యంతో కార్యక్రమాలు కొనసాగుతున్నాయని ఆయన వివరించారు. అలాగే మహిళలు స్వయం సమృద్ధిగా మారడం ద్వారా కుటుంబాల ఆర్థిక స్థితి, నగర అభివృద్ధి, సమాజ ప్రగతి ఏకకాలంలో ముందుకు సాగుతాయని ఆయన పేర్కొన్నారు. మహబూబ్‌నగర్ ఫస్ట్ మహిళల కోసం చేపడుతున్న ఈ కార్యక్రమాలు సమాజ మార్పుకు, మహిళా అభివృద్ధి ఉదాహరణగా నిలుస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, మహబూబ్‌నగర్ ఫస్ట్ పర్యవేక్షకులు గుండా మనోహర్, ఎమ్మెల్యే పిఎ అనిల్, మహబూబ్‌నగర్ ఫస్ట్ ఇంచార్జీ నిజలింగప్ప , మాజీ మున్సిపల్ కౌన్సిలర్ ప్రశాంత్, అంజద్, స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.


# జిల్లాలో ధాన్యం కొనుగోలు కార్యకలాపాలు వేగవంతం

### – వెబెక్స్ ద్వారా అధికారులకు సూచనలు చేసిన అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్

**మహబూబ్ నగర్ డిసెంబర్ 05 ( ప్రజా జ్యోతి బ్యూరో )**
జిల్లాలో వరి ధాన్యం కొనుగోళ్ల పురోగతిని వేగవంతం చేయాలంటూ అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మధుసూదన్ నాయక్ శుక్రవారం వెబెక్స్ ద్వారా ఎన్ఫోర్స్మెంట్ టీంలు, డీఆర్‌డీపి డిపిఎంలు, ఏపీఎంలు, పీఏసీఎస్ సీఈఓలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, జిల్లాలో ఇప్పటివరకు 190 ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా 12,420 మంది రైతుల నుంచి ధాన్యం సేకరించి రూ.14.87 కోట్లు వారి ఖాతాల్లో జమ చేశామని, ఇంకా రూ.25 కోట్లు రైతుల ఖాతాల్లో జమ కానున్నాయని తెలిపారు. ధాన్యం కొనుగోలులో ఏ విధమైన జాప్యం లేకుండా ఐకేపీ, పీఏసీఎస్ ఇన్చార్జీలు, మండల స్థాయి మరియు గ్రామస్థాయి సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని ఆయన సూచించారు. ఆదివారం లోపు సెంటర్లలో పెండింగ్ ఉన్న ట్యాబ్ ఎంట్రీలను పూర్తిచేయాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని సెంటర్ వారీగా రైసు మిల్లులకు క్రమంగా తరలించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. “ఏ రైతు కూడా రైస్ మిల్లులకు వెళ్లాల్సిన అవసరం ఉండకూడదు. మిల్లింగ్ ప్రక్రియలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఎన్ఫోర్స్మెంట్ టీంలు పర్యవేక్షణ బలోపేతం చేయాలి,” అని మధుసూదన్ నాయక్ స్పష్టం చేశారు. ఈ వెబెక్స్ సమావేశంలో డీఆర్‌డీఓ నర్సింహులు, జిల్లా పౌర సరఫరాల అధికారి గంప శ్రీనివాస్, పౌర సరఫరాల సంస్థ డీఎం రవి నాయక్, జిల్లా సహకార అధికారి కృష్ణ, సహకార ఆడిట్ అధికారి టైటస్ పాల్ తదితరులు పాల్గొన్నారు.



# బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా మద్దూరి శంకర్ నామినేషన్ దాఖలు



**చిన్నంబావి, డిసెంబర్ 05 (ప్రజాజ్యోతి)**
చిన్నంబావి మండల పరిధిలోని చిన్నమారూర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన మద్దూరి శంకర్ శుక్రవారం తమ నామినేషన్ దాఖలు చేశారు. పెద్ద మారూర్ గ్రామ క్లస్టర్‌లో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారికి శంకర్ తన నామినేషన్ పత్రాలను సమర్పించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు శివారెడ్డి, మాజీ సర్పంచ్ మద్దిలేటి, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సంతోషిమాత ఆలయ అభివృద్ధికి ఐదు లక్షల విరాళం



**నాగర్ కర్నూల్ : డిసెంబర్ 05 ప్రజా జ్యోతి**
నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ఓం నగర్ కాలనీలో గల శ్రీ సంతోషిమాత ఆలయం అభివృద్ధికి నాగర్ కర్నూల్ పట్టణానికి చెందిన ఆకుతోట సురేష్ చంద్రకళ కుటుంబ సభ్యులు సాయి తేజ సింధుప్రియ పేరిట సంతోషిమాత ఆలయ కమిటీ సభ్యులు భాగ్యమ్మ,రాజేశ్వరి, శ్రీదేవి,శివకుమార్ లఆధ్వర్యంలో ఐదు లక్షల చెక్కును ఆలయ అభివృద్ధి నిమిత్తం విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ప్రధాన అర్చకులు అల్లాడి ప్రకాష్ శర్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా ప్రకాష్ శర్మ మాట్లాడుతూ ప్రతి శుక్రవారం ఆలయంలో అమ్మవారికి విశేష ద్రవ్యాలతో అభిషేకం ఉద్యాపనం,వడిబియ్యం,లలిత సహస్ర పారాయణ పఠనం,సామూహిక కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.పూజల అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాల తోపాటు అన్నప్రసాద వితరణ ఉంటుందని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపా కటాక్షలు పొందాలని ఆయన కోరారు.కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు,కాలనీవాసులు పాల్గొన్నారు.

## జ్ఞాన సరస్వతి ఆలయంలో లలిత సహస్ర పారాయణ పఠనం

**నాగర్ కర్నూల్ : డిసెంబర్ 05 ప్రజా జ్యోతి**
నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని కొల్లాపూర్‌చౌరస్తాలో గల శ్రీ జ్ఞాన సరస్వతి దేవాలయంలోశుక్రవారం లలితా సహస్ర పారాయణ పఠనం నిర్వహించినట్లు ఆలయ ప్రధాన అర్చకులు నవీన్ కుమార్ శర్మ తెలిపారు.భక్తులు సామూహికంగా లలితా సహస్ర పారాయణ పఠనం,మణిద్వీప వర్ణన,లింగాష్టకం,సామూహిక కుంకుమార్చనలు నిర్వహించారు.అనంతరం భక్తులకు ఆశీర్వచనం తీర్థప్రసాదాలతో పాటు నిత్య అన్న ప్రసాద శాల లో సామూహిక భోజనాలు చేశారు.కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు,భక్తులు మహిళలు, తదితరులు పాల్గొన్నారు.



# భూమికి ఎప్పుడూ విలువ పెరుగుతుంది : ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

**మహబూబ్ నగర్ డిసెంబర్ 05 ( ప్రజా జ్యోతి బ్యూరో )**

మహబూబ్ నగర్ నగర పాలక సంస్థ పరిధిలోని ఎదిర, ఐటి పార్క్ సమీపంలో "శ్రీ రామచంద్ర కాలనీ" నూతన రియల్ ఎస్టేట్ వెంచర్ ను గౌరవ మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం వెంచర్‌కు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ "భూమికి ఎప్పుడూ విలువ ఉంటుందని. సరైన ప్రదేశంలో, సక్రమ పద్ధతుల్లో అభివృద్ధి చేసిన భూమి పెట్టుబడులు తరతరాలకు ఉపయోగపడే ఆస్తులని, మహబూబ్ నగర్ ప్రస్తుతం రాష్ట్రంలో అత్యంత వేగంగా ఎదుగుతున్న నగరాల్లో ఒకటి. రాబోయే రోజుల్లో ఐటి పార్క్ విస్తరణ, రింగ్ రోడ్, హెల్త్ సిటీ, నేషనల్ హైవే విస్తరణ వంటి ప్రాజెక్టులతో ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతున్నదని " అన్నారు.

"తెలంగాణ ప్రభుత్వం మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తోంది. రోడ్లు, డ్రైనేజ్, విద్యుత్, తాగునీటి సదుపాయాలు, ఐటి రంగ ప్రోత్సాహం, ఇవన్నీ మహబూబ్ నగర్ భవిష్యత్తు విలువను రెట్టింపు చేసే అంశాలు. ప్రజలకు నాణ్యమైన నివాస ప్రాంతాలను అందించడం ప్రభుత్వ లక్ష్యం అని ఆయన చెప్పారు. ఈ వెంచర్ కూడా అదే దిశగా ఒక



ముందడుగు" అని పేర్కొన్నారు. "గత రెండు సంవత్సరాల నుంచి మహబూబ్ నగర్ నగరం రూపం మారిందన్నారు. అన్ని రంగాల్లో మహబూబ్ నగర్ అభివృద్ధి లో పరుగులు పెడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, నాయకులు శాంతన్న యాదవ్, శ్రీనివాస్ యాదవ్, శివశంకర్ చర్ల శ్రీనివాసులు, గ్యాస్ అంజి, శ్రీశైలం, అల్లి తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

# నార్లాపూర్ గ్రామం కాంగ్రెస్ పార్టీ నుంచి పెబ్బేటి మల్లేష్ నాయకులు బిఆర్ఎస్ పార్టీలో చేరికలు



**కొల్లాపూర్ డిసెంబర్ 5 ప్రజా జ్యోతి**

పట్టణంలో భారత రాష్ట్ర సమితి పార్టీ కార్యాలయంకొల్లాపూర్ నియోజక వర్గ ఇన్చార్జి భీరం హర్షవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో కొల్లాపూర్ బిఆర్ఎస్ పార్టీ ఆఫీసు నందు నార్లపూర్ గ్రామం నుంచి కాంగ్రెస్ పార్టీ నాయకులు పెబ్బేటి మల్లేష్ అతని అనుచరులు బిఆర్ఎస్ పార్టీలో మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ కండువలు కప్పి పార్టీలోకి కాంగ్రెస్ పార్టీ నాయకులను ఆహ్వానించారు. మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ చేస్తున్న నయవంచక పాలనలో విసుగు చెంది 6 గ్యారంటీల పేరుతో అధికారంలోకి వచ్చి 420 హామీల అమలు చేయలేక కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసినందుకు నార్లపూర్ గ్రామం నుంచి కాంగ్రెస్ పార్టీ నాయకులు బిఆర్ఎస్ పార్టీలోకి రావడం వారికి పేరుపేరునా మాజీ ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలుపుతూ పార్టీలోకి ఆహ్వానించారు. నార్లపూర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా నిలబడిన మనేమోని వెంకటయ్యను సర్పంచిగా విభేదాలు లేకుండా అందరూ కలిసికట్టుగా పనిచేసి పార్టీ అభ్యర్థిని గెలిపించాలని మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు మీరు బలపరిచిన అభ్యర్థిని విభేదాలు లేకుండా సమానత్వంగా పనిచేసే గ్రామ ప్రజలను ఒక తాటికి తీసుకు వచ్చి కచ్చితంగా పార్టీ అభ్యర్థిని గెలిపించుకొని తిరుతామని పార్టీలో చేరిన నాయకులు మాట్లాడారు. మాజీ ఎమ్మెల్యే వారితోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

# ఇప్పలపల్లిలో రాజకీయ రంగంలో వేడి

**– ప్రచారంలో వేగం పెంచిన బిఆర్ఎస్ అభ్యర్థి పద్మ**



**మహబూబ్‌నగర్, డిసెంబర్ 5 ( ప్రజా జ్యోతి )**

రూరల్ మండలంలోని ఇప్పలపల్లి గ్రామంలో బి ఆర్ ఎస్ అభ్యర్థి పద్మ ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేశారు. శుక్ర వారం గ్రామంలో ఇంటింటికీ వెళ్లి గృహసందర్శనలు నిర్వహిస్తూ ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను నేరుగా తెలుసుకుంటున్నారు. పద్మ ప్రచార బృందాన్ని కలిసిన గ్రామస్థులు నీటి సమస్య, రహదారి మరమ్మతులు, పారిశుధ్యం, మౌలిక సదుపాయాల లోపం వంటి అంశాలను ఆమె దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా స్పందించిన పద్మ గ్రామ అభివృద్ధి కోసం అందుబాటులో ఉండే నాయకత్వం అవసరం ఉందని పేర్కొన్నారు. "ప్రజల మాట వినే, సమస్యలను అర్థం చేసుకునే, వాటి పరిష్కారానికి కృషి చేసే నాయకత్వం గ్రామానికి అత్యవసరం," అని ఆమె స్పష్టం చేశారు. గ్రామంలో ఆమె ప్రచారానికి మహిళలు, యువత సానుకూలంగా స్పందించడం రాజకీయంగా చర్చనీయాంశంగా మారింది. ఇప్పలపల్లి గ్రామంలో ఎన్నికల జోరు పెరిగిపోగా, అభ్యర్థుల ప్రచారం గ్రామ రాజకీయాలను మరింత రసవత్తరం చేస్తోంది.

# ప్రపంచ మృత్తిక దినోత్సవ ర్యాలీ




**నాగర్ కర్నూల్ : డిసెంబర్ 05 ప్రజా జ్యోతి**

ప్రపంచ మృత్తిక దినోత్సవం సందర్భంగా నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో శుక్రవారం ఎకో క్లబ్ %డ% తెలంగాణ నేషనల్ గ్రీన్ కాప్స్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్బంగా ప్రిన్సిపాల్ మదన్ మోహన్ మాట్లాడుతూ మట్టిని రక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని కాలుష్యం కారణంగా నేల నాణ్యత,జీవవైవిధ్యం ప్రభావితమవుతున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. సేవ్ సాయిల్ ప్రొటెక్ట్ మదర్ ఎర్త్ నినాదాలతో విద్యార్థుల అవగాహన, సేంద్రియ ఎరువుల వినియోగం,రసాయనకాలుష్య నియంత్రణపై పౌరులకు సందేశాలను పంపిణీ చేసి మట్టి నమూనాల సేకరణ భౌతిక లక్షణాలపై వివరించారు. మట్టిలో జీవపరిమాణం తగ్గుదల వల్ల పర్యావరణంపై పడే ప్రభావాలపై రాబోయే రోజుల్లో నేల సంరక్షణపై అవగాహన శిబిరాల ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు కోదండరాములు,ఉమాదేవి, రామకృష్ణ,విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇప్పలపల్లి గ్రామంలో స్వతంత్ర అభ్యర్థి నాగమణి దూకుడు

**ఇంటింటా ప్రచారానికి ప్రజల స్పందన**


**మహబూబ్‌నగర్, డిసెంబర్ 5 ( ప్రజా జ్యోతి )**

గ్రామ పంచాయతీ ఎన్నికల వేడి నెలకొన్న ఇప్పలపల్లి గ్రామంలో స్వతంత్ర అభ్యర్థి నాగమణి ప్రచారంలో వేగం పెంచారు. గ్రామంలోని ప్రధాన వీధులు, కాలనీలు తిరుగుతూ ప్రజలను కలిసి వారి సమస్యలను తెలుసుకుంటూ మద్దతు కోరుతున్నారు. గ్రామ అభివృద్ధి, పారదర్శక పాలన తమ లక్ష్యమని నాగమణి ప్రజలకు తెలిపారు. నీటి సమస్య పరిష్కారం, రహదారి అభివృద్ధి, వైద్య సదుపాయాల బలోపేతం, పేదలకు సంక్షేమ పథకాలు అందుబాటులోకి తేవడంపై ప్రత్యేక దృష్టి సారిస్తానని హామీ ఇచ్చారు.నాగమణి ఇంటింటా ప్రచారం పట్ల గ్రామస్థులు మంచి స్పందన కనబరుస్తున్నారు.



# పాత - కొత్త నేతల సమన్వయంతో కాంగ్రెస్ బలోపేతం





## నూతన డిసిసి అధ్యక్షుడి పదవీ స్వీకార వేడుకలో ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి వ్యాఖ్యలు

**మహబూబ్ నగర్ డిసెంబర్ 05 ( ప్రజా జ్యోతి బ్యూరో )**

మహబూబ్‌నగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ నూతన అధ్యక్షుడిగా అగంపల్లి సంజీవ్ ముదిరాజ్ బాధ్యతలు స్వీకరించిన నేపథ్యంలో డిసిసి కార్యాలయంలో శుక్రవారం ఘనంగా ప్రమాణ స్వీకార కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి కొత్త అధ్యక్షుడిని అభినందిస్తూ, పాత నాయకుల అనుభవం మరియు యువ నాయకుల ఉత్సాహం కలిసినప్పుడే కాంగ్రెస్ బలోపేతమవుతుందని అభిప్రాయపడ్డారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ "కాంగ్రెస్ పార్టీ పునరుత్థాన దశలో ఉంది. ప్రతి నాయకుడు, కార్యకర్త సమష్టిగా కృషి చేస్తే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయాన్ని ఖాయం చేయవచ్చు" అని అన్నారు. అలాగే మాజీ డిసిసి అధ్యక్షుడు మరియు దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి పార్టీ కష్టకాలంలో కీలకపాత్ర





పోషించారని ప్రశంసించారు. కొత్త అధ్యక్షుడు సంజీవ్ ముదిరాజ్ జాతీయ జెండా ఆవిష్కరణ చేసి, పార్టీ కార్యకర్తలకు సమగ్ర అభివృద్ధి, బలమైన సంస్థాగత నిర్మాణం లక్ష్యంగా పనిచేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వి. హనుమంతరావు, డా. చల్లా వంశీచంద్ రెడ్డి, ఓబేదుల్లా కొత్వాల్, జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, జిల్లా నాయకులు, యువజన విభాగం నాయకులు, మహిళా కాంగ్రెస్ ప్రతినిధులు భారీగా హాజరయ్యారు.

# ఓటు హక్కు మీ బాధ్యత

**ప్రజాస్వామ్యపద్ధంగా ప్రజా నాయకుడిని ఎన్నుకుందాం**

**స్థానిక పోరులో మారుతున్న కండువాలు**

**ఊసరవెల్లి రాజకీయాలు ఎన్నికలు వస్తే చాలు మాయల పకీరు మాటలు**

**గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా రిపోర్టర్ నాగేంద్రం**

**కొల్లాపూర్ డిసెంబర్ 5 ప్రజా జ్యోతి**

గ్రామస్థాయిలో పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో డబ్బుల కోసం స్వార్థం కొంచెం చెక్కభజనలు వేసుకుంటూ బిర్యాని ప్యాకెట్లకు అమ్ముడుపోతున్న భజనపరులు పార్టీ సిద్ధాంతాలు లేవు నాయకులకు విశ్వాసం లేదు విలువలు లేవు అన్న విశ్వాసం విలువలు లేవు నా విషయము ప్రజలకు ఏనాడో తెలుసు పార్టీలు మారుతూ కండువాలు మార్చుకుంటూ కాలక్షేపనం చేస్తూ కుటుంబాలను పోషించుకుంటూ వ్యాపారంగా రాజకీయాన్ని తయారు చేసిన అదనపరులు చాలామంది ఉన్నారు రాజ్యాంగ విలువలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారు రాజకీయ దళారులు గ్రామాలలో వ్యవహరిస్తున్నారు. ముఖ్యంగా గ్రామ ప్రజలలో అమాయకత్వం కళ్ళు సీసాకు డబ్బులకు మధ్యమానికి బానిస బతుకుతూ ఓటు అమ్ముకొని ఐదు సంవత్సరాల గ్రామం నాశనవైనా కూడా ఆ పూటకు మత్తు కోసం చిత్తవుతున్నారని వారి జీవితాలను నాశనం చేసుకుంటున్నారు అన్న విషయాన్ని ప్రజలు అర్థం చేసుకోవాలి. అసలు గ్రామ ప్రజలు ఈ విషయము ఎందుకు గుర్తు పట్టలేక పోతున్నారు రంగు రంగులు మార్చుకుంటూ రాత్రికి ఒక మాట ఉదయం ఒక మాట మధ్యాహ్నం ఒక మాట తర్వాత ఓటేసినప్పుడు ఒక మాట అందువలనే రాజ్యాంగం అపవాస్యం అయ్యిందని చెప్పవచ్చు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం నిర్వీర్యం చేస్తూ దోపిడీ అవినీతి అక్రమములకు నీలయంగా రాజ్యాంగంలోని అనేక చట్టాలను కీలక అంశాలను బయటపెట్టకుండా రాజ్యాంగ సవరణ పేరుతో రాజ్యాలను దోచుకుంటున్నారని ఈ విషయాన్ని ప్రజలు గమనించలేకపోతున్నారు. ఊసరవెల్లి రంగులు రాజకీయాలు చేస్తున్న చదువురాని కధర్ చొక్కా కద్దర్ పాయింట్ ధరిస్తే చేతిలో సెల్ఫోన్ పెట్టుకొని గ్రామాలలో నాయకుడిగా చలామణి అవుతున్న వ్యక్తులను వారి ఖద్దరు బట్టల వెనక ఉన్న అవినీతి గురించి తెలుసుకొని గ్రామ ప్రజలు వారిని తరిమికొట్టిన రోజులన గ్రామాలు అభివృద్ధి అవుతాయి.మన గ్రామంలో కూడా డబ్బులున్న వ్యక్తికే పెద్దలు ప్రాదాన్యత ఇస్తున్నారు ప్రజా సేవ చేసే వాళ్ళు అవసరం లేదట డబ్బులు ఉన్నవాళ్లే పోటీకి ముందుకు రావాలట వారు ఎటువంటి వారైనా సరే గాని డబ్బులు ఉండాలి. డబ్బులు పెట్టి గెలిచేవారు ఎవరైనా సరే ఆ డబ్బు ఎలా సంపాదించాలి, సంపాదించుకుంటాడు అని ఇంగిత జ్ఞాన ఆలోచన మన గ్రామ పెద్దలకు లేకపోయింది. గ్రామ పెద్దలు ఇప్పటికైనా ఆలోచించి డబ్బులు పెట్టే వ్యక్తులను ఇదివరకు అవకాశాలు పొందిన వారు కాకుండా ప్రజా సేవ చేస్తా అని ముందుకు వచ్చే ఇదివరకు ఎలాంటి రాజకీయ పదవులు అనుభవించని వారికి మీ అమూల్యమైన విలువైన ఓటును వేసి గెలిపించగలరని ప్రార్థిస్తున్నాను. నేను గెలిచాక మీ పెద్ద మనుషులకు మంచి విలువ ఉండే విధంగా గ్రామభివృద్ధి కార్యక్రమాలు చేపడతానని మీకు మనవి చేసుకుంటున్నాను. పక్క గ్రామాలకు వెళితే రాజాపురం గ్రామ పెద్ద మనుషులు మంచి నిర్ణయాన్ని తీసుకున్నారనే విధంగా మీకు మంచి పేరు తెస్తానని, యువకులు అందరి ఆలోచన మేరకు వారి ఐడియాలజీని తీసుకొని గ్రామ అభివృద్ధిని ముందుకు తీసుకపోతానని మీకు విజ్ఞప్తి చేస్తూ నేను చెప్పే మాటలు భవిష్యత్తులో కార్యాచరణలో ఉంచుతారని మీకు ప్రమాణ పూర్తిగా విజ్ఞప్తి చేస్తున్నాను. గ్రామ అభివృద్ధికి సంబంధించిన మంచి ప్రణాళిక నా దగ్గర ఉందని మీకు విజ్ఞప్తి చేస్తున్నాను. మన గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా సేసి మంచి అవార్డు మన గ్రామానికి తెస్తానని మీకు మాట ఇస్తున్నాను. దయచేసి ఒక్కసారి అవకాశం ఇవ్వండి గ్రామ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని మిమ్మల్ని పాదాభివందనాలతో వేడుకుంటున్నాను. డబ్బుకు అమ్ముడుపోవద్దు విలువైన ఓటును అమ్ముకోవద్దు గ్రామ అభివృద్ధిని అడ్డుకోవద్దు ఇది జరగాలంటే గ్రామ యువకుల చేతిలో ఉందని తుది నిర్ణయం గ్రామ యువకులే తీసుకోవాలని మీకు విజ్ఞప్తి చేస్తూ చివరగా ఒక మాట దయచేసి కల్తీ మందు తాగి మీ ఆరోగ్యాలను పాడు చేసుకోవద్దని మీకు చేతులు ఎత్తి దండం పెడుతున్నా ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందాం.



## ఆటోలో మరిచిపోయిన బంగారం-వెండిని సీసీ ఫుటేజ్‌తో గుర్తించి అందజేసిన ట్రాఫిక్ పోలీసులు

**- సేవ, స్పందన, విశ్వసనీయతకు మరో నిదర్శనం**

**మహబూబ్ నగర్ డిసెంబర్ 05 ( ప్రజా జ్యోతి బ్యూరో )**

మహబూబ్‌నగర్ ట్రాఫిక్ పోలీసులు ప్రజల ఆస్తి రక్షణలో తమ నిబద్ధతను మరోమారు నిరూపించారు. ఆటోలో మరిచిపోయిన విలువైన ఆభరణాలను అత్యంత వేగంగా గుర్తించి బాధితురాలి చేతికి సురక్షితంగా అందజేయడం స్థానికంగా ప్రశంసలు అందుతోంది.శుక్ర వారం మధ్యాహ్నం సుమారు 2:30 సమయంలో మణికొండకు చెందిన జ్యోతి, జిల్లా కోర్టు ప్రాంతం నుంచి ఆటోలో ప్రయాణించి క్లాక్‌టవర్ వద్ద దిగింది. అతి కొద్ది సేపటికే ఆమె ఆటోలో తన బ్యాగు మరిచిపోయినట్టు గుర్తించింది. ఆ బ్యాగులో 5 గ్రాముల బంగారు ఆభరణాలు, 12 తులాల వెండి ఆభరణాలు ఉండటంతో ఆమె ఆందోళనకు గురై వెంటనే మహబూబ్‌నగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌కు చేరుకుని ఫిర్యాదు చేసింది.సమాచారం అందుకున్న ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ భగవంతు రెడ్డి వెంటనే టీమ్‌తో కలిసి సంఘటన చోటుచేసుకున్న ప్రాంతంలోని సీసీ కెమెరాల ఫుటేజ్‌ను పరిశీలించారు. ఫుటేజ్ ఆధారంగా టీ ఆర్ పీ ఎస్ ఎంబీ ఎన్ ఆర్ నం : 536 (ఏపి 22 టి ఎ 7262) ఆటోను గుర్తించారు. అనంతరం ఆటో డ్రైవర్ హరిచందర్‌ను సంప్రదించి స్టేషన్‌కు పిలిపించారు.

అతని వద్ద ఉన్న బ్యాగును పోలీసులు స్వాధీనం చేసుకుని, ఎస్సై బాల్యానాయక్ పర్యవేక్షణలో బాధితురాలు జ్యోతి చేతికి సురక్షితంగా అందజేశారు.



తమ ఆభరణాలు ఏటువంటి నష్టం లేకుండా తిరిగి అందుకున్నందుకు జ్యోతి ఆనందం వ్యక్తం చేస్తూ ట్రాఫిక్ పోలీసులకు కృతజ్ఞతలు తెలిపింది.

జిల్లా ఎస్పీ దరావత్ జానకి ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిబ్బందిని అభినందిస్తూ ప్రజల సేవలో ఇదే వేగం, నిజాయితీ కొనసాగాలని సూచించారు. ఈ ఘటన ప్రజల్లో పోలీసులపై విశ్వాసం మరింత పెంచుతూ, సేవా దృక్పథానికి మరో ఉదాహరణగా నిలిచింది.

## నర్వ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా తీలేటి హనుమంత రెడ్డి నామినేషన్

**నర్వ డిసెంబర్ 5 ప్రజా జ్యోతి**

మక్తల్ నియోజకవర్గం నర్వ మండల కేంద్రం గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ తరపున ప్రతిభా స్కూల్ కరస్పాండెంట్ తీలే టి హనుమంత రెడ్డి శుక్రవారం నర్వ గ్రామపంచాయతీలో నామినేషన్ పత్రాలను మాదిరెడ్డి జలంధర్ రెడ్డి ఆధ్వర్యంలో దాఖలు చేశారు, ఇదేవిధంగా ఆయన వర్గానికి వాడు మెంబర్ల నామినేషన్లను కూడా దాఖలు చేశారు, ఆయన నామినేషన్ కు భారీ ఎత్తున జనం తరలివచ్చారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామ అభివృద్ధి లక్ష్యంగా తాను గ్రామానికి సేవలు అందించాలని సర్పంచ్. అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేయదలిచానని తెలిపారు, ఈయన వెంట కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మాదిరెడ్డి జలంధర్ రెడ్డి, పద్మజా రెడ్డి, రఘురాం శివంత రెడ్డి, డి కృష్ణారెడ్డి, శరణప్ప,నాయకులు, డాక్టర్ శంకర్, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



## మాచన్‌పల్లిలో కాంగ్రెస్ అభ్యర్థి వెంకటయ్య ప్రచారం

**- ఉంగరం గుర్తుకు మద్దతు కోరుతున్న అభ్యర్థి**



**మహబూబ్‌నగర్, డిసెంబర్ 5 ( ప్రజా జ్యోతి )**

గ్రామ పంచాయతీ ఎన్నికల వేడి మధ్య మాచన్‌పల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి వెంకటయ్య ప్రచార వేగం పెంచారు. ఇటీవల రోజుల్లో ఆయన గ్రామంలో పర్యటిస్తూ ప్రజలతో ప్రత్యక్షంగా మాట్లాడి సమస్యలను తెలుసుకుంటున్నారు. గ్రామంలోని నీటి సమస్య, రహదారుల దుస్థితి, పారిశుధ్యం, రైతు సమస్యలు, వర్షాధార వ్యవసాయ ఇబ్బందులు వంటి అంశాలను గ్రామస్థులు వెంకటయ్య దృష్టికి తీసుకువచ్చారు. ఈ సమస్యలపై ఆయన ప్రత్యేకంగా నోట్స్ తీసుకుంటూ పరిష్కారానికి కట్టుబడి పనిచేస్తానని హామీ ఇచ్చారు.పారదర్శక పాలన, గ్రామ అభివృద్ధి, ప్రజా ప్రయోజనాల ప్రాజెక్టులకు ప్రాధాన్యమివ్వడమే తన లక్ష్యమని వెంకటయ్య తెలిపారు. గ్రామంలో యువత, పెద్దలు, మహిళల నుంచి మంచి స్పందన లభిస్తోందని స్థానికులు చెబుతున్నారు. ప్రచారంలో భాగంగా వెంకటయ్య ఉంగరం గుర్తుకు ఓటు వేసి అభివృద్ధి పథాన్ని ప్రారంభించాలంటూ గ్రామస్థులకు విజ్ఞప్తి చేశారు.

## కళాకారుడు కస్స కేశవాచారికి ఘన సన్మానం



**నాగర్ కర్నూల్ : డిసెంబర్ 05ప్రజా జ్యోతి**

ఘంటసాల 103 వ, జయంతి సందర్భంగా కందనూలు కళా సేవా సమితి ఆధ్వర్యంలోశుక్రవారం గాయనీ%-%గాయకులచే ఘంటసాల గానలహరి కార్యక్రమం నిర్వహించారు.కళాసేవా ప్రపూర్ణ బిరుదుతో కేశవాచారిని సత్కరించారు.కార్యక్రమానికి హాజరైన శాసనమండలి సభ్యులుప్రజాకవి గోరేటి వెంకన్న మాట్లాడుతూ 1980 నుంచి పౌరాణిక నాటకాలకు పునర్వైభవానికి తెచ్చిన కృషిని,కేశవాచారి సహకారంతో చేసిన ఎన్నో నాటకాల ప్రదర్శనలను గుర్తు చేసారు.కుటుంబ బాధ్యతలు మరిచి కళలో తరిచే కళాకారునికే నిజమైన ఆనందమని,అనేక నాటక గురువులకు ఆశ్రయం అందించిన కేశవాచారి సేవలను గోరేటి వెంకన్న కొనియాడారు.

## సర్పంచ్ గా ఒకసారి అవకాశం ఇవ్వండి

**గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తా**

**బొమ్మనపల్లి గ్రామపంచాయతీ కాంగ్రెస్ అభ్యర్థి కేతావత్ లక్ష్మీ ధర్మానాయక్**



**నాగర్ కర్నూల్ డిసెంబర్ 5**
**(ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )**



బొమ్మనపల్లి గ్రామ ప్రజలు అవకాశం కల్పించాలని అవకాశం వస్తే బొమ్మనపల్లి గ్రామాన్ని మౌలిక వసతులు కల్పించి అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తానని సర్పంచ్ అభ్యర్థి కే లక్ష్మీ ధర్మానాయక్ పేర్కొన్నారు . నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట మండలంలోని బొమ్మనుపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా కేతావత్ లక్ష్మీ ధర్మానాయక్ గురువారం నామినేషన్ దాఖలు చేశారు. శుక్రవారం కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి మాట్లాడుతూ గ్రామ ప్రజలు ఆదరించి గెలిపిస్తే గ్రామంలో విద్య, వైద్యం తో పాటు యువకులకు ఉపాధి కల్పనకు కృషి చేస్తానని ఆమె పేర్కొన్నారు. అదేవిధంగా సిసి రోడ్లు వీధిలైట్లతో పాటు గ్రామంలోని అన్ని వీధుల్లో డ్రైనేజీ కల్పనకు కృషి చేస్తానని ఆమె భరోసా కల్పించారు. ఆమె వెంట గ్రామ ప్రజలు కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు శ్రీనివాసులు తదితరులు ఉన్నారు

# బహిరంగ చర్చకు రావడానికి మేము సిద్ధం మీరు సిద్ధమా

**కొల్లాపూర్ డిసెంబర్ 5 ప్రజా జ్యోతి**

సింగోటం గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థులుగా కాంగ్రెస్ పార్టీ బిఆర్ఎస్ పార్టీల నుండి నిలబడిన సర్పంచ్ అభ్యర్థుల మధ్యన భగ్గుమంటున్న అగ్గి మంటలు. ఒకరిపై ఒకరు సవాళ్లు విసురుకుంటూ చర్చలకు సిద్ధమ సై అంటున్న పార్టీలు నిన్న రాత్రి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జూవాయిపల్లి వెంకటస్వామి టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులకు గ్రామ అభివృద్ధి పైన సవాల్ బిఆర్ఎస్ పార్టీ స్వీకరిస్తూ సర్పంచ్ నిలబడిన అభ్యర్థి నివాసంలో సమావేశమై కార్యకర్తలతో కాంగ్రెస్ పార్టీ నాయకులు వేసిన సవాల్ కు మేము సిద్ధమని ప్రతి సవాల్ చేసిన మాచినేనిపల్లి సింగల్విండో చైర్మన్ చింతకుంట శ్రీనివాసులు. సింగోటం మాజీ ఉపసర్పంచ్ చించెట్టి సత్యనారాయణ.24 గంటల కరెంటు నేనే తీసుకొచ్చా అని వెంకటస్వామి చెప్పడం హాస్యాస్పదంగా ఉంది.తెలంగాణ రాష్ట్రానికి 24 గంటల కరెంట్ తెచ్చిన ఘనత కేసీఆర్ హర్షవర్ధన్ రెడ్డి హయం లోమంజూరు అయ్యి నిర్మాణంపూర్తి అయిన దాన్ని ప్రారంభించడానికి నోచుకోని బుద్ది నీది.హర్షవర్ధన్ రెడ్డి గారి చొరవ తో ఎమ్మెల్యే గా ఉన్నపుడే మన ఊరికి వచ్చిన 30 పడకల ఆసుపత్రి నువ్వు తెచ్చినవు అని చెప్పుకోవడం సిగ్గు చేటు.ఓటమి భయం తో స్థాయిని మించిన వారి గురించి దిగజారిన మాటలు మాట్లాడడం నీ సంస్కారాన్ని తెలియజేస్తుంది.అభివృద్ధి గురించి మేము చర్చ కు రావడానికి సిద్ధం.సమయం



నువ్వు నిర్ణయించి చెప్పిన సరే,మమ్మల్ని చెప్పమన్న సరే.నరం లేని నాలుక అని ఇష్టం వచ్చినట్టు మాట్లాడితే,చూస్తూ ఊరుకోడానికి మేము సిద్ధం గా లేము.నువ్వు మాట్లాడిన మాటలు వింటే దొంగ నే దొంగ దొంగ అని అరిచినట్టు ఉంది.దౌర్జన్యాల గురించి నువ్వు మాట్లాడుతుంటే దయ్యాలు వేదాలు పలికినట్టు ఉంది అయ్యా.బహిరంగ చర్చ కు రాడానికి మేము సిద్ధం బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాట్లాడారు.

# అక్రమ మద్యం విక్రయాలపై కట్టడి

**-అదనపు కలెక్టర్ ఆదేశాలు**

**-గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ప్రత్యేక నిఘా**

**మహబూబ్‌నగర్, డిసెంబర్ 5 ( ప్రజా జ్యోతి బ్యూరో )**

గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో అక్రమ మద్యం విక్రయాలను అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ మధుసూదన్ నాయక్ అధికారులకు సూచించారు. ఈ మేరకు శుక్రవారం జిల్లా ప్రొహిబిషన్ %డ% ఎక్సైజ్ శాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ, జిల్లాలోని అన్ని బెల్ట్‌షాపులను పూర్తిగా మూసివేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అదేవిధంగా ఏ-ఫోర్ షాపుల్లో అనుమతించిన పరిమితికి మించి ఐఎంఎల్, బీర్ విక్రయాలు జరగకుండా పర్యవేక్షణ బలోపేతం చేయాలని, అవసరమైతే నోటీసులు జారీ చేయాలని సూచించారు. ఎన్నికల సమయంలో అక్రమ రవాణా, బల్క్ కొనుగోళ్లు, లారీల్లో మద్యం తరలింపులను కఠినంగా అరికట్టాలని, గ్రామ స్థాయిలో సిబ్బంది విస్తృత పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు.



ప్రతి రోజు నమోదయ్యే కేసుల నివేదికలను జిల్లా ఎన్నికల అధికారి సెల్‌కు తప్పనిసరిగా సమర్పించాలని ఆయన స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా ప్రొహిబిషన్ %డ% ఎక్సైజ్ అధికారి సుధాకర్, అడిషనల్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ నరసింహారెడ్డి, సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

# నేడే నామినేషన్ల ఉపసంహరణ

**- మధ్యాహ్నం తర్వాత ఎన్నికల గుర్తుల కేటాయింపు**

**- మండల అభివృద్ధి అధికారిని సాయి లక్ష్మి**

**దామరగిద్ద డిసెంబర్ 5(ప్రజాజ్యోతి):**



గ్రామ పంచాయతీ ఎన్నికలలో పోటీ చేస్తున్న అభ్యర్థులకు మండల అభివృద్ధి అధికారిని సాయి లక్ష్మి శుక్రవారం కీలక ప్రకటన జారీ చేశారు. నేడు ఉదయం 10:00 గంటల నుండి మధ్యాహ్నం 3:00 గంటల వరకు నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ నిర్వహించనున్నట్లు తెలిపారు.పోటీ నుంచి వైదొలగదలచిన అభ్యర్థులు ఈరోజే గ్రామ పంచాయతీ కార్యాలయలలో హాజరై నామినేషన్లను ఉపసంహరించుకోవాలని సూచించారు. నిర్దిష్ట గడువు ముగిసిన తరువాత ఎటువంటి ఉపసంహరణలు స్వీకరించబోమని స్పష్టం చేశారు. అదే విధంగా మధ్యాహ్నం 3:00 గంటల అనంతరం పోటీలో కొనసాగుతున్న అభ్యర్థులకు ఎన్నికల గుర్తుల కేటాయింపు జరగనున్నట్లు అధికారులు వెల్లడించారు. ఈ ప్రక్రియ పూర్తైన అనంతరం తుది అభ్యర్థుల జాబితా ప్రకటించనున్నట్లు తెలిపారు. అభ్యర్థులు నిర్ణీత సమయాన్ని తప్పనిసరిగా పాటించాలని మండల అభివృద్ధి అధికారిని సాయి లక్ష్మి విజ్ఞప్తి చేశారు.

**ఈ.వి.యం గోదాముకు కట్టుదిట్టమైన**

# భద్రత చర్యలు తీసుకోవాలి

**వనపర్తి ప్రతినిధి,డిసెంబర్ 5 :**

ఈ.వి.యం గోదాముకు భద్రత విషయంలో కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు.వనపర్తి మండల తహసిల్దార్ కార్యాలయం వెనుకభాగంలో ఉన్న ఈ.వి.యం గోదాం త్రైమాసిక తనిఖీల్లో భాగంగా శుక్రవారం జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎన్ ఖీమ్యా నాయక్, రాజకీయ పార్టీల ప్రతినిధులు సమక్షంలో ఈ వి.యం ల భద్రతను పరిశీలించారు.ఆజ్ఞాపక యంత్రాలు, సి.సి. టివి లతో ఉన్న భద్రతను పరిశీలించారు. పోలీస్ బందోబస్తు ఎలా ఉంది, విధుల నిర్వహణ పై అడిగి తెలుసుకున్నారు. ఈ.వి.యం. ల భద్రత పై ఎప్పటికప్పుడు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎన్ ఖీమ్యా నాయక్, ఆర్డీఓ సుబ్రమణ్యం, తహసిల్దార్ రమేష్ రెడ్డి, రాజకీయ పార్టీల ప్రతినిధులు బిజెపి నుంచి పెద్దిరాజు, టిడిపి నుంచి కొత్తపల్లి శంకర్, బీఎస్పీ కుమార స్వామి, కాంగ్రెస్ నుండి ఎన్ త్రినాథ్, సిపిఎం పరమేశ్వర చారి, టిఆర్ఎస్ జమీల్ పాల్గొన్నారు



# అభివృద్ధి పనులను పరిశీలించిన మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్

**కొల్లాపూర్ డిసెంబర్ 5 ప్రజా జ్యోతి**



మున్సిపల్ పరిధిలోని 5 వ వార్డులో రుక్కు ఇంటి నుండి కోళ్ల చంద్రయ్య ఇంటి వెనికి వరకు ఉన్న సి .సి .రోడ్ ప్యాచ్ వర్క్ పనులను శుక్రవారం రోజు జరుగుతున్న పనులను పరిశీలించిన మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మహమూద బేగం ఖాదర్ పాష. కొల్లాపూర్ ప్రాంతాన్ని అభివృద్ధిలో ముందు వరసలో నిలపాలనే లక్ష్యంతో మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు ఆదేశాల మేరకు అభివృద్ధి అడుగులు.ఎన్నో అభివృద్ధి మున్సిపల్ పట్టణాన్ని అభివృద్ధి పనులు స్థానికంగా జరుగుతున్నాయని మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మహమూదబేగం ఖాదర్ పాష వివరించారు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలతో తెలంగాణ రాష్ట్రం ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా మారిందని,మున్సిపాలిటిల అభివృద్ధికి ప్రత్యేక నిధులు మంజూరు చేస్తున్నారని తెలిపారు. సి.సి.రోడ్ ప్యాచ్ వర్క్ పనులను నాణ్యతతో పూర్తి చేయాలని వారు కాంట్రాకర్ కు సూచించారు.వారితో పాటు 5వా వార్డ్ కార్యకర్తలు కాలని వాసులు పాల్గొన్నారు

# గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో మద్యం విక్రయాలపై కట్టుదిట్టమైన నిఘా

**ఎక్సైజ్ అధికారులకు ఆదేశాలు**

**మహబూబ్ నగర్ డిసెంబర్ 05 ( ప్రజా జ్యోతి బ్యూరో )**

రానున్న గ్రామ పంచాయతీ ఎన్నికల దృష్ట్యా మహబూబ్‌నగర్ జిల్లాలో అక్రమ మద్యం విక్రయాలు, రవాణాపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిపార్ట్‌మెంట్ ఆదేశాలు జారీ చేసింది.జిల్లా ఎక్సైజ్ అధికారుల కార్యాలయం నుండి వచ్చిన ఆదేశాలలో భాగంగా, ఎన్నికల సమయంలో మద్యం ప్రవాహాన్ని నిరోధించేందుకు ప్రత్యేక పర్యవేక్షణ బృందాలను నియమించనున్నట్లు తెలిపింది.జారీ చేసిన సూచనల్లో ముఖ్యంగా ఇవి ఉన్నాయి : జిల్లాలోని అన్ని బెల్ట్ షాపులను వెంటనే మూసివేయాలి. అనుమతించిన పరిమితికి మించి ఐ ఎం ఎల్/బీరు విక్రయం చేయరాదు. ఎటువంటి పరిస్థితుల్లోనూ బల్క్ లీటర్ల మద్యం విక్రయం జరగరాదు. ఎన్నికల సమయంలో ప్రతి రోజూ నమోదు చేసిన కేసుల వివరాలను ఎన్నికల నియంత్రణ సెల్‌కు సమర్పించాలి.ఎన్నికల సమయంలో శాంతి భద్రతలు, నిష్పక్షపాత వాతావరణాన్ని కాపాడేందుకు ఈ చర్యలు చేపట్టినట్లు అధికారులు వెల్లడించారు.ఈ ఆదేశాలను అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిక కూడా జారీ చేశారు.

# తంగిడి గ్రామ సర్పంచ్‌గా బీజేపీ బలపరిచిన అభ్యర్థి కంప్లీ రాజు నామినేషన్

**కృష్ణ డిసెంబర్ 5/(ప్రజాజ్యోతి)**

తంగిడి గ్రామ సర్పంచ్ పదవికి బీజేపీ బలపరిచిన అభ్యర్థిగా కంప్లీ రాజు నేడు నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. ఎన్నికల నియమావళి ప్రకారం స్థానిక తంగిడి గ్రామంలో ఆయన తన అనుచరులు, బీజేపీ నాయకుల సమక్షంలో నామినేషన్ సమర్పించారు.ఈ సందర్భంలో మండల అధ్యక్షులు నల్లే నరసప్ప, నేతలు శాంతిస్, శ్రీకాంత్, శంకర్, లింగప్ప, హనుమంతు, చిన్నప్ప, కిరప్ప, తిప్పన్నా, సబన్న తదితరులు పాల్గొన్నారు. గ్రామ అభివృద్ధి, పారదర్శక పరిపాలన, ప్రజల సమస్యల పరిష్కారమే తమ ప్రధాన లక్ష్యమని ఈ సందర్భంగా కంప్లీ రాజు తెలిపారు.నామినేషన్ కార్యక్రమం గ్రామంలో ఉత్సాహంగా సాగగా, బీజేపీ కార్యకర్తలు భారీగా హాజరయ్యారు

